Follow :netifocusnewsdaily
www.netifocusnews.com
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
హైదరాబాద్
ఆదివారం 8, ఫిబ్రవరి 2026
వెల: రూ.4/-
సంపుటి: 01 సంచిక: 40
పేజీలు: 04
Published From: Hyderabad
Editor: Mankali Tharun





# తొర్రూరులో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం
- ఝాన్సీ యశస్వినిరెడ్డిలకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే వారిపై తప్పుడు ప్రచారాలు చేపిస్తున్న బిఆర్ఎస్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- తొర్రూరు కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు తరలివచ్చిన జనం

## తొర్రూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 7:**

మహబూబాద్ జిల్లా తోరూర్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం సర్కిల్ సమీపంలో శనివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భారీ కార్నర్ మీటింగ్‌ను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను ఇదివరకే తొర్రూరు దత్తత తీసుకుంటా అని చెప్పాను, బరాబర్ దత్తత తీసుకొని ఆనాడు అసంపూర్తిగా కట్టి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సంపూర్తిగా పూర్తిచేసి అక్కడ సీసీ రోడ్లు కలెక్టివిటీ వాటర్ ఫెసిలిటీ డ్రైనేజీ ఫెసిలిటీ కరెంట్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తాను ఎలాంటి దందాలు చెందాలు లేకుండా అర్హులైన నిరుపేదలకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పారదర్శకంగా అందిస్తాము. అసంపూర్తిగా ఉన్న రోడ్లు మొత్తాన్ని పూర్తి చేయిస్తాను, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత కూడా నాదే ఆ మంత్రిని కూడా నేనే ప్రభుత్వ స్థలాలు ఆవాసయోగ్యంగా ఎక్కడున్నాయో గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు అందించే బాధ్యత ఆ మంత్రిగా నాది, ఇందిరమ్మ

మిగతా 2లో..





# తొర్రూరులో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

ఇల్లు మొదటి విడత అందించాము, ఈ ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తున్నాము, ఇదివరకు ఇచ్చింది కాక ఇంకా మూడు విడతలు ఇవ్వబోతున్నాము ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇల్లు ఇచ్చే బాధ్యత కూడా ఆ మంత్రిగా నాది మాట ఇస్తున్నాను ఇది ప్రజా ప్రభుత్వం మీ ప్రభుత్వం మీరు ఓటేసి గెలిపించుకున్న ప్రభుత్వం ఇది మీకోసమే పనిచేయడానికి సిద్ధంగా ఉంది,తొర్రూర్ కి సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎలక్షన్ కోడ్ తర్వాత తీసుకొచ్చే బాధ్యత ఆ మంత్రిగా కూడా నాదే అలాగే ఫైర్ స్టేషన్ తీసుకువచ్చే బాధ్యత కూడా నాదే వంద పడకల ఆసుపత్రి కూడా త్వరలోనే తొర్రూర్ కి తీసుకురాబోతున్నాము, ఇదివరకు ౩౫ ప్రభుత్వ పడకల ఆసుపత్రి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి  వారి సొంత నిధులతో నిర్మించారు ఇప్పటివరకు తొర్రూర్ కి అందులోనే సేవలు అందిస్తున్నారు. భవిష్యత్తులో వంద పడకల ఆసుపత్రి తీసుకొచ్చే బాధ్యత కూడా మాది అధికారం లేనివాళ్లు మేము అభివృద్ధి చేస్తాము అని చెబుతున్నారు, వారు ఇక్కడ శాసనసభ్యులు కారు, మంత్రి కారు, ముఖ్యమంత్రి కూడా కాదు వారి మాటలు నమ్మి మోసపోకండి . యుద్ధం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము, కత్తి మాకిస్తేనే అభివృద్ధి అద్భుతంగా జరుగుతుంది. యుద్ధం చేసే వాళ్ళకి ఆయుధాన్ని ఇవ్వాలి అధికారం లేని వారికి ఇస్తే మీ ఓటుని చెత్తకుప్పలో పడేసినట్టే అవుతుంది.ఇక్కడ ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎమ్మెల్యే ,ఎంపీ కాంగ్రెస్ ఎంపీ ,మంత్రి కాంగ్రెస్ మంత్రి, ముఖ్యమంత్రి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కింద నుండి మీది వరకు మొత్తం మీరు గెలిపించుకున్న వారే ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే ౧౦౦% మీకు అభివృద్ధి జరుగుతుంది.  ప్రజలారా మంచి నిండు మనసుతో దీవించండి కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి ౧౬ మంది కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి ఓటు వేసే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత ఇన్చార్జ్ మంత్రిగా  నాది అన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్  ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో నేరుగా అనుసంధానం కలిగి పనిచేసే పార్టీ అని అన్నారు. కార్నర్ మీటింగ్స్, ఇంటింటి ప్రచారాల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోందని చెప్పారు.









